

నేటి దినపత్రిక

# సూర్య


www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శనివారం

29 నవంబర్ 2025 పేజీలు : 08


అసలు ఆ వైద్యశాలలో ఏం జరుగుతోంది..? పేద ప్రజలకు వైద్య సేవలు అందించా ల్సిన తరుణం లో ఆ ప్రభుత్వ ఆసుపత్రి మూతపడి దర్శనమిస్తోంది. ఇంతకు ఆ వైద్యశాలకు సిబ్బంది ఉన్నారా.. లేదా.. ఒకవేళ ఉంటే మూత వేయాల్సిన పరిస్థితి ఎందుకు దాపురించింది.. అని ఆ గ్రామాల ప్రజలు ఆరోపించక తప్పడం లేదు. దీంతోపాటుగా ఆరోగ్య శాఖలో ఉన్న ఉన్నతాధికారులు మామూళ్ళ మత్తులో ఉండడం వల్లనే ఇలా జరుగుతోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అదే మర్రిపాడు మండలంలోని కృష్ణాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం. **వివరాల్లోకి వెళితే..**



- మూతపడి దర్శనమిస్తున్న కృష్ణాపురం వైద్యశాల
- ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు వెళ్తారో !
- మామూళ్ల మత్తులో ఉన్నతాధికారులు
- కలెక్టర్ చర్యలపైనే ఆశలు



# ఆ ప్రభుత్వ ఆస్పత్రికి దిక్కెవరు !

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :**

జిల్లా సరిహద్దు ప్రాంతమైన మర్రిపాడు మండలానికి గతంలో ఒకే ఒక్క ప్రభుత్వ వైద్యశాల మండల కేంద్రంలోనే ఉండేది. ఈ తరుణంలో మండల కేంద్రంలో ఉండేటటువంటి ఆ వైద్యశాలకు చుట్టు పక్కల గ్రామాలైన వ్యాధిగ్రస్తులు 20 కిలోమీటర్లు వచ్చి వైద్య సేవలను అందుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో మండల పరిధిలోని కృష్ణాపురంలో ఇటీవల మరొక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఆ ఆరోగ్య కేంద్రానికి భవనం కేటాయించకపోవడంతో ఓ ప్రైవేటు పాఠశా లలో కాలం గడపాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే ఆ వైద్యశాలకు వైద్యాధికారి కానీ, తగు సిబ్బంది ఏనాడూ విధులు సక్రమంగా నిర్వహించడం లేదని ఆ గ్రామాల ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఇటువంటి తరుణంలో ఒక్కొక్కసారి వైద్యశాలను తెరచిన పాపాన పోలేదు. వైద్యశాలలో వైద్య సిబ్బంది ఉన్నారా.. లేరా.. అనేది చర్చనీయాంశమైంది. కనీసం ఆ వైద్యశాలలో నర్స్ కూడా లేని పరిస్థితి బహిరంగంగా తెలుస్తోంది. ఆ వైద్యశాల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వ్యాధులు సోకితే బద్వేలు, ఉదయగిరి ప్రాంతాలకు వెళ్లి చికిత్సలు చేయించుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. విశేషమేమిటంటే వైద్యశాలలో పని చేసే సిబ్బంది పూర్తిగా మూసేసున్నా..

-మిగతా 2లో

# టౌన్ ప్లానింగ్‌లో సిబ్బంది కొరత

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్‌లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగంలో ఎంతో కీలకమైన డిప్యూటీ సిటీ ప్లానర్ పోస్ట్ భర్తీకి నోచుకోకపోవడం విశేషం. ఇక్కడ ఉన్న డిప్యూటీ సిటీ ప్లానర్ పద్మజ ఏడాది క్రితం విశాఖపట్నంకు బదిలీ కావడంతో.. అప్పటి నుండి ఇప్పటి వరకు ఆ పోస్టు భర్తీకి నోచుకో లేదు. అదేవిధంగా అసిస్టెంట్ సిటీ ప్లానర్‌కు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించడం జరిగింది. నెల్లూరు నగరంలో భవన నిర్మాణాలు అధికంగా జరుగుతున్నాయి. ఇలాంటి ప్రాంతంలో ఒకే అధికారికి రెండు బాధ్యతలు అప్పగించడం జరిగింది. అదేవిధంగా టౌన్ ప్లానింగ్ విభాగంలో ముగ్గురు అసిస్టెంట్ సిటీ ప్లానర్లు ఉండగా, వారిలో ఒకరు దీర్ఘకాలిక సెలవుపై వెళ్ళిపోయారు. ప్రస్తుతం సిటీ ప్లానర్ కూడా సెలవులో ఉన్నారు. నగరంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై నగర పాలక సంస్థ కమిషనర్ వైవో.నందన్ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ.. అవినీతికి పాల్పడుతూ ఆరోపణలు ఎదుర్కొంటున్న కొంత మంది ప్లానింగ్ కార్యదర్శిలను సస్పెండ్, షోకాస్ నోటీసులు ఇవ్వడం తెలిసిందే. నగరపాలక సంస్థ ఆదాయాన్ని గండి కొడుతూ.. అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న కొంత మంది కార్యదర్శులపై కమిషనర్ చర్యలు తీసుకుంటున్నారు.



అయినప్పటికీ కొందరిలో మార్పు రాకపోవడం విశేషం. ప్రస్తుతం బీపీఎస్, ఎల్ఆర్ఎస్ ఉండడంతో కొందరు అధికారులకు ఈ పథకాలు కాసుల

-మిగతా 2లో

## టౌన్ ప్లానింగ్‌పై

# కమిషనర్ సమీక్ష



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**

నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ.నందన్ శుక్రవారం వారాంతపు సమీక్ష సమావేశంలో భాగంగా ప్లానింగ్ సిబ్బందితో కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్లానింగ్ సిబ్బంది విధులలో నిర్లక్ష్యం పనికిరాదని నిర్దే శించిన పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించా రు. ఐటిఎల్‌పి. పాట్రన్స్ ఇంకా పూర్తి కాలేదని, సర్వేయర్ సహాయంతో నిర్దేశించిన సమయంలో

-మిగతా 2లో

# పచ్చదనం, పారిశుధ్యం అందరి లక్ష్యం కావాలి

● తెల్లపాడులో మొక్కలు నాటే కార్యక్రమం ● ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పెంచలయ్య






**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పచ్చదనం, పారిశుధ్యం సమాజంలో అందరి లక్ష్యంగా భావించాలని ఆత్మకూరు ఎస్వి డిగ్రీకాలేజి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ టి.పెంచలయ్య పేర్కొన్నారు. గత నాలుగురోజులుగా కాలేజి కరస్పాండెట్ నరశింహారెడ్డి, ప్రిన్సిపాల్ విజయభాస్కర్‌రెడ్డిల పర్యవేక్షణలో ప్రోగామ్ ఆపీసర్ పెంచలయ్య ఆధ్వర్యంలో వివిద సేవాకార్యక్రమాలు, ఉచిత వైద్యశిబిరం నిర్వహించిన విషయం తెల్సిందే. కాగా శుక్రవారం విరివిగా గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. వారంతా గ్రామంలో వీధులకిరువైపులా, ఖాళీప్రదేశాల్లో, దేవాయం, పాఠశాల పరిసరాల్లో అధికంగా మొక్కలు నాటారు. గ్రామస్థులు కూడా విరివిగా తమవంతు మొక్కలు నాటి గ్రామంలో పచ్చదనం వెల్లివిరిసేలా చూడాలని వారు కోరారు. కార్యక్రమంలో భాగంగా వారు కంపచెట్లను తొలగించారు. అనంతరం వారు మొక్కలు నాటారు. ఈసందర్భంగా పెంచలయ్య మాట్లాడుతూ.. ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమంలో భాగంగా తమవంతుగా సేవలందిస్తున్నామని, తమవంతుగా గ్రామస్థులు కూడా స్వచ్ఛందంగా మొక్కలు నాటేందుకు కృషిచేయాలని పేర్కొన్నారు. అందరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, అవకాశం ఉన్నచోట్లంతా విరివిగా మొక్కలు నాటాలని, వాటిని పెంచిపోషించి పర్యావరణ పరిరక్షణకు తమవంతుగా కృషిచేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రజారోగ్యపరిరక్షణ, పరిసరాల పరిశుభ్రతతో అందరికీ ఆరోగ్యం, మొక్కలు నాటిపెంచడంద్వారా ఆహ్లాదం, పర్యావరణపరిరక్షణ లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. మొక్కలు విరివిగా నాటి వాటిని రక్షిస్తే అందరూ ఆరోగ్యవంతంగా ఉంటారని, సకాలంలో వర్షాలు కురుస్తాయని, గ్రామంలో ఆహ్లాదకరంగా పచ్చదనం ఉంటుందని పెంచలయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు ప్రసాద్, రమేష్ బాబు, సుదర్శన్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టౌన్ ప్లానింగ్‌లో సిబ్బంది కొరత

(మొదటి పేజీ తరువాయి)

వర్షం కురిపిస్తున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంత మంది దళారులను పెట్టుకొని కొందరు అధికారులు కాలం గడుపుతున్నట్లు విమర్శలు వినవస్తున్నాయి. వీరిపై అధికారులు ప్రత్యేక నిఘా పెడితే.. వీరి గురించి పలు విషయాలు తెలిసే అవకాశం ఉందని పలువురు అంటున్నారు. నగరంలో నిబంధనకు విరుద్ధంగా చాలా చోట్ల అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ, అధికారులు వీటి పట్ల చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. అయితే కమిషనర్ నిత్యం సమీక్షిస్తూ ఇలాంటి వారిపై చర్యలు తీసుకుంటున్నప్పటికీ వారిలో కొందరు ఇంకా మారకపోవడం విశేషం. నగరపాలక సంస్థ ఆదాయానికి గండి కొడుతూ కొందరు ఆడింది ఆట పాడింది పాటగా ఈ విభాగం మారిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో అక్రమ నిర్మాణాలపై టాస్క్‌ఫోర్సు ఉండి వాటిపై చర్యలు తీసుకోవడం జరిగేది. ప్రస్తుతం అలాంటి చర్యలు ఇప్పుడు కనిపించకపోవడం విశేషం. టీపీబీవోలు కూడా లేకపోవడంతో వార్డు సచివాలయంలోని కొందరు ప్లానింగ్ కార్యదర్శులకు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. ఈ విభాగంలో లాభసాటిగా ఉండడంతో నగరపాలక సంస్థలో గతంలో పని చేసిన కొందరు ఉద్యోగులు కూడా మళ్లీ వచ్చేందుకు వారి వారి ప్రయత్నాలు సాగిస్తున్నట్లు సమాచారం. ఇకనైనా ఉన్నతాధికారులు టౌన్ ప్లానింగ్ విభాగంలో సిబ్బంది కొరత లేకుండా పూర్తిస్థాయిలో భర్తీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## టౌన్ ప్లానింగ్‌పై కమిషనర్ సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)




పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు. ప్లానింగ్ సిబ్బందికి నిర్దేశించిన పనులను ఎప్పటికప్పుడు అసిస్టెంట్ సిటీ ప్లానర్లు నిరంతరం పర్యవేక్షించాలని, అలాగే వారితో రెగ్యులర్‌గా సమావేశాలు నిర్వహించి వారి సందేహాలను నివృత్తి చేయాలని ఈ సందర్భంగా అసిస్టెంట్ సిటీ ప్లానర్లను సూచించారు. ఎల్ఆర్ఎస్, బిపిఎస్ పథకాలపై లేఔట్ యజమానులు, భవనాల యజమానులకు అవగాహన కల్పించి, పథకాలను సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. అలాగే కార్యదర్శుల పరిధిలో పరిష్కారం కానీ సమస్యలను వారి సంబంధిత పైఅధికారి సహాయంతో వెంటనే పూర్తి చేయవలసిందిగా సూచించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ డిప్యూటీ సిటీ ప్లానర్ రఘునాథరావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వేణు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్, ప్లానింగ్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆ ప్రభుత్వ ఆసుపత్రికి దిక్కెవరు..!

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం. దీంతో ఆ వైద్య ఉన్నతాధికారులు మామూళ్ల మత్తులో ఉంటున్నారనేది ఆ గ్రామాల ప్రజలు వాపోతున్నారు. అలా మామూళ్లు ఇవ్వకపోతే వైద్య సేవలు అందించాల్సిన వైద్య సిబ్బంది వైద్యశాలను ఎందుకు మూసేస్తారని ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ కృష్ణాపురంలోని ఆరోగ్య కేంద్రాన్ని పరిగణలోకి తీసుకొని తగు చర్యలు చూపాలంటూ ఆశగా ఎదురుచూస్తున్నారు.

## వాల్మీకుల సమావేశాన్ని జయప్రదం చేయండి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్ కడప జిల్లా పోరుమామిళ్ల మధర్ రిస్సా ఫౌండేషన్ హాల్‌లో ఆదివారం జరిగే రాష్ట్రస్థాయి వాల్మీకుల సంఘ నాయకుల సమావేశాన్ని జయప్రదం చేయాలని ఉదయగిరి వాల్మీకి సంఘ నాయకులు శుక్రవార ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి వాల్మీకి సంఘ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

## రాధా కృష్ణమ నాయుడు జన్మదిన వేడుకలు

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** చౌటపాలెం పీఏసీఎస్ చైర్మన్, రాష్ట్ర తెలుగురైతు విభాగం ప్రధాన కార్యదర్శి రావూరు రాధా కృష్ణమ నాయుడు జన్మదిన వేడుకలు సింహపురి చిల్డ్రెన్స్ హొూమ్‌లో ఘనంగా నిర్వహించారు. టీడీపీ నాయకులు కడివేటి వెంకయ్య, ఆస్తోటి నాగరాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పిల్లలకు అల్పాహారం, దుప్పట్లు పంపిణీ చేశారు.

## వీఎస్‌యూ హరి ప్రసాద్‌కు పీహెచ్‌డీ పట్టా



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వ విద్యాలయం ఇంగ్లీష్ విభాగానికి చెందిన ఎ.హరి ప్రసాద్ పీహెచ్‌డీ పట్టా పొందారు. 'గ్రామీణ ప్రాంతాల్లో ఆంగ్ల భాషా నైపుణ్యాల అభివృద్ధికి సామాజిక-భాషా దృక్పథం' పై డాక్టర్ ఆర్.ప్రభాకర్ మార్గదర్శ కత్వంలో పరిశోధన పూర్తి చేశారు. వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ డాక్టర్ సునీత, ప్రిన్సిపాల్ ఆచార్య విజయ, విభాగాధిపతి డాక్టర్ శ్యామ్ సుందర్ సహా అధ్యాపకులు, తోటి పరిశోధకులు హరి ప్రసాద్‌ను అభినందించారు.

## సీనియర్ కార్మికులను సత్కరించిన ఆర్టీసీ చైర్మన్

**కావలి, మేజర్‌న్యూస్ :** స్త్రీ శక్తి పథకం విజయవంతం అవడంలో గ్యారేజ్ కార్మికుల కృషి అభినందనీయం అని ఎపియస్ ఆర్టీసీ, నెల్లూరు జోన్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అయన కావలి డిపో గ్యారేజ్ ను పర్యవేక్షించారు. గ్యారేజ్ శుభ్రత నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గ్యారేజ్ పనిచేస్తున్న సీనియర్ మెకానికల్ సిబ్బందిని, ఒప్పందపు కార్మికులను సత్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. గతంలో 65 శాతం ఉన్న అక్యూపేషన్ రేషియో 100 శాతంకు పైగా పెరిగిందని అన్నారు. పెరిగిన ప్రయాణికుల రద్దీకి తగిన విధంగా బస్సులను దృఢపరచి, సిద్ధం చేయడంలో గ్యారేజ్ సిబ్బంది పాత్ర క్రియాశీలమైనదని ఆయన అన్నారు. అదే విధంగా బస్టాండ్, గ్యారేజ్‌లను శుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య సిబ్బంది పనితీరు పీఎఫ్ సౌకర్యంతో పాటు, ఆరోగ్య పరిరక్షణకు ఈయస్ఐ సౌకర్యం కూడా కల్పించామని, ఏ సౌకర్యాలను వినియోగించుకోవాలని అయన అన్నారు. బస్టాండ్, గ్యారేజ్ చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడంలో, మునిసిపల్ కమీషనర్ సహకరించేలా ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డితో మాట్లాడుతానని ఆయన చెప్పారు. బస్టాండ్‌లో ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్, నూతన మరుగుదొడ్లు ఏర్పాటుకు ప్రయత్నం చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ.. తమ సంక్షేమంపై శ్రద్ద చూపిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేసారు. డిపో మేనేజర్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ.. జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా డిపోను తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ మల్లికార్జున, అసిస్టెంట్ మేనేజర్ ఎం.కల్పన, ఉద్యోగసంఘ నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన మత్స్య రైతుల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** జాతీయ మత్స్య అభివృద్ధి మండలి నిధులతో ముత్తుకూరు మత్స్య కళాశాల నందు మూడు రోజుల పాటు జరిగిన మత్స్య రైతులకు చేపల పెంపకం పై నిర్వహించిన నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం శుక్రవారం నాటికి విజయవంతంగా ముగిసింది. చివరి రోజు కార్యక్రమానికి ఆన్ స్పెషల్ డ్యూటీ ఆఫీసర్ డాక్టర్ టి.సుగుణ హాజరై చేపల ప్రజననం నాణ్యమైన విత్తనాలు ఉత్పత్తి అంశంపై రూపొందించిన కరదీపికను ఆమె ఆవిష్కరణ చేశారు. అదేవిధంగా మరో ఐదు శాఖల ఉన్నతాధికారులు రూపొందించిన బుక్ లెట్ కూడా ఆవిష్కరణ చేయడం జరిగింది. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ధన్‌పాల్, ప్రొఫెసర్లు మాధవన్, రంగాచార్యులు, ట్రైనింగ్ ఆర్గనైజర్ డాక్టర్ పి.ఆనంద్ ప్రసాద్, చేపల రైతులు, కళాశాల సిబ్బంది, ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు హాజరు కావడం జరిగింది. మూడు రోజులు శిక్షణ పొందిన చేపల రైతులు తమ అనుభవాలను సమగ్రంగా తెలియజేశారు. జాతీయమత్స్య అభివృద్ధి మండలి సర్టిఫికెట్లు ప్రధానం చేసింది. చివరి రోజు ప్రధాన అంశాల పైన శిక్షణ పొందారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపల రైతులకు శిక్షణ కల్పించడం సంతోషంగా ఉందని జిల్లా స్థాయిలో విచ్చేసిన రైతాంగం సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆక్వా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి తాలుకా హంసా కార్యవర్గం ఎంపిక



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేటివ్ అండ్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ (హంసా) ఉదయగిరి తాలుకా యూనిట్ కో-అప్టేట్ కార్యవర్గాన్ని శుక్రవారం నెల్లూరులోని యూటీఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సుధాకర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష డిగా రాజుల నౌషాద్బాబు, కార్యదర్శిగా షేక్ ఖాజామొహిద్దీన్, ఉపాధ్యక్షులుగా రబ్బానిబాషా, ఎం.లావణ్య, మహిళా కార్యదర్శిగా ఎం.చంద్రావతి, సంయుక్త కార్యదర్శులుగా కే.జయమ్మ, ఎం.శైలజను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు, పలువురు ఉద్యోగులు సన్మానించి అభినందనలు తెలిపారు.

# రెండు గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమం



మర్రిపాడు, మేజర్‌న్యూస్ : మర్రిపాడు మండలంలోని భీమవరం, నెర్ధనంపాడు గ్రామాల్లో శుక్రవారం వ్యవసాయ అధికారులు రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆత్మకూరు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ముందుకు తీసుకెళుతుందన్నారు. ఇప్పటికే రెండు విడతల్లో అన్నదాత సుఖీభవను రైతుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. కొందరి రైతుల ఖాతాల్లో జమ కాకపోతే సంబంధిత వ్యవసాయ అధికారులను కలిసి నివేదికలు సమర్పించాలన్నారు. అంతేకాకుండా యూరియా కొరత లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ అన్నదాత సుఖీభవ పథకంతో పాటుగా కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ ను కూడా రైతుల ఖాతాల్లో జమ చేసిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యవసాయ అధికారులను కలిసి సాగు చేసే పంటలపై అవగాహన తెచ్చుకొని ముందుకు నడవాలని తెలిపారు. అనంతరం రైతన్న మీకోసం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ దేవరాల గంగాధర్ యాదవ్, మాజీ మండల కన్వీనర్ శాఖమూరి నారాయణ, భీమవరం సొసైటీ ప్రెసిడెంట్ ఎర్రమల చెన్నారెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు కోనంకి శ్రీనివాసులు నాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, టీడీపీ నాయకులు ఎలగాల వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారిని ఎన్ కవిత, ఏఈఓ వెంకటేశ్వర్లు, సొసైటీ సీఈవో మల్లికార్జునరెడ్డి తదితర అధికారులతో పాటుగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే సేవాగుణం కలిగి ఉండాలి



ఉదయగిరి, మేజర్‌న్యూస్ : విద్యార్థులు విద్యార్థి దశ నుంచే సేవాగుణం కలిగి ఉండి ప్రజా ప్రయోజనకర పనులు చేపట్టం ద్వారా వారి బంగారు భవితకు మార్గం మమవుతోందని ఎంపీడీఓ బీశ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మేకపాటి గౌతంరెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాల బీఎస్సీ చివరి సంవత్సరం చదువుతున్న విదా లు జాతీయ సేవా పథకం కింద కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జీ.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని గండిపాళెం, వెంగళరావునగర్ గ్రామాల్లో సేవా కార్యక్రమాలనుప్రా రంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు సామాజిక స్పృహను పెంపొందించుకుని సేవాభావం అలవర్చు కోవాలన్నారు. వారం రోజులపాటు రెండు గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత పాఠశాలల్లో ప్రహరీలు, ప్రవేశ ద్వారాలకు సున్నం కొట్టడం, ఆరోగ్య, పశ, రక్తదాన శిబిరాలు, శాస్త్రలతో రైతులకు అవగాహన సదస్సు చేపట్టడం జరుగుతుందన్నారు. తొలిరోజు పాఠశాలల ఆవరణలో ప్లాస్టిక్ వ్యర్ధాలు. కలుపు నివారణ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొంద్రు తిరుపతి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు డాక్టర్ ఎన్.సునీత, వెంకటేశ్వర్లు, పశు వైద్యాధికారి రాఘవేంద్రశర్మ, మండల వ్యవసాయాధికారి విజయభాస్కర్, కళాశాల ఆచార్యులు దుర్గాప్రసాద్, లావణ్యకుమారి, కిషన్తోజ్, కమలప్రియ, శోభారాణి, క్రాంతికుమారి, నాగహరీష్, సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయలో మోడల్ యూత్ గ్రామసభ




మర్రిపాడు, మేజర్‌న్యూస్ : జిల్లాలోని మర్రిపాడు మండలం కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో శుక్రవారం నవోదయ ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్ సూచన మేరకు మోడల్ యూత్ గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పంచాయతీరాజ్ శాఖ అధికారి ప్రసాద్, పంచాయితీ సర్పంచ్ హరిబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారత ప్రభుత్వం నేటి విద్యార్థి యువతలో గ్రామ సభలు వాటి నిర్వహణ వాటి లక్ష్యాలు గ్రామాల్లో ఉండే సమస్యలు వాటి పరిష్కార మార్గాలను గురించి అవగాహన కలిగిస్తూ గ్రామాల అభివృద్ధి స్ఫూర్తిని విద్యార్థుల్లో నింపుతూ ఈ కార్యక్రమాల నిర్వహించారు. పాఠశాల స్థాయిలో ఉత్తమ గ్రామసభ విద్యార్థులను ఎంపిక చేసి, రీజనల్ స్థాయిలో జరిగే గ్రామసభలకు సెలెక్ట్ చేయడం జరుగుతుంది. ఈనాటి ఈ గ్రామ సభ కార్యక్రమంలో సర్పంచ్‌గా చైతన్య సెక్రటరీగా రోషిని వీఆర్వోగా మోహన్ గ్రామ సభ్యులుగా యజనేష 8, 9వ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులైన మాధవరావు సోనియాదేవి నిర్వహణలో ఈ కార్యక్రమం జరిగింది. విద్యాలయ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సిహెచ్ రాజశేఖర్ వందన సమర్పణతో ఈ కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది.

## ఏఎంసీ చైర్మన్‌కు ఆత్మీయ సన్మానం



మర్రిపాడు, మేజర్‌న్యూస్ : ఆత్మకూరు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడుకు శుక్రవారం మర్రిపాడు మండలంలోని భీమవరం గ్రామానికి చెందిన రైతులు ఆత్మీయంగా పలకరించి సన్మానం చేయడం జరిగింది. నూతనంగా ఏఎంసీ బాధ్యతలు చేపట్టిన తరువాత గ్రామానికి విచ్చేసిన తరుణంలో ఘనంగా శాలువాలతో పూలమాలతో సత్కరించారు. ఆయనతో పాటుగా భీమవరం సొసైటీ ప్రెసిడెంట్ ఎర్రమల చెన్నారెడ్డిని, మండల టీడీపీ కన్వీనర్ దేవరాల గంగాధర్ యాదవ్ను, మండల టీడీపీ మాజీ కన్వీనర్ శాఖమూరి నారాయణను కూడా సన్మానించడం జరిగింది. ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని ఎఎంసి చైర్మన్ ఆరికట్ల రైతులకు భరోసా ఇచ్చారు.

## 1 నుంచి వెలుగొండ అడవుల్లో జంతుగణన



ఉదయగిరి, మేజర్‌న్యూస్ : ఉదయగిరి రేంజ్ పరిధిలో విస్తరించి ఉన్న వెలుగొండ అడవుల్లో వచ్చేనెల 1 నుంచి 8వ తేదీ వరకు జంతుగణన చేపట్టన్నుట్లు రేంజ్ అధికారి బీఎస్ కుమారరాజా పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి జంతుగణనలో చేపట్టాల్సిన విదివిధినాలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నాలుగేళ్లకోసారి జంతుగణన చేపట్టడం ఆనవాయితీ అన్నారు. జంతుగణనలో భాగంగా ప్రతి బీట్ అటవీ ప్రాంతంలో ఐదు కిలోమీటర్ల పరిధిలో నడుచుకుంటూ మాంసాహార, శాఖాహార జంతువుల పాదముద్రలు, పెంటికలు గుర్తించాలన్నారు. పక్కాగా జంతుగణన చేపట్టి గుర్తించిన అంశాలను యాప్లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్వోలు ప్రసాద్, మురళి, ఎఫ్ఎస్వోలు చినవెంకటయ్య, శ్రీరాములు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించండి



ముత్తుకూరు, మేజర్‌న్యూస్ : ఏపీ జెన్కో ప్రాజెక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామగోపాల్ ప్రాజెక్టు ఉన్నతాధికారులను కోరారు. శుక్రవారం రాష్ట్ర స్థాయి నూతన కమిటీని పరిచయం చేస్తూ కార్మికుల సమస్యల పైన ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ జగన్నాథంతో చర్చించారు. కార్యక్రమంలో కమిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కన్స్యూమర్ రైట్స్‌పై అవగాహన



మర్రిపాడు, మేజర్‌న్యూస్ : విద్యార్థి దశలో చెడు వ్యసనాలకు, చెడు అలవాట్లకు ఆత్మహత్యలకు పాల్పడవద్దని ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫారం మర్రిపాడు మండలం కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్టేట్ ప్రెసిడెంట్ కుడారి తిరుపాలు విద్యార్థులకు అవగాహన కల్పించారు. మండల కేంద్రమైన మర్రిపాడు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అమరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టేట్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా ధైర్యంగా ఉండాలని మనోధర్యానికి గురికావద్దని,ఆత్మహత్య చేసుకోవద్దని, చెడు వ్యసనాలకు చెడు అలవాట్లకు తాగుడుకు దూరంగా ఉండాలని, మంచిగా ఉన్నత విద్యలు అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఇంజనీర్గా డాక్టర్లుగా కలెక్టర్లుగా ఐపీఎస్సీగా పదోన్నతులు పొందాలని, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫారం నెల్లూరు జిల్లా జనరల్ సెక్రెటరీ ఎంఎన్ఎ రావ్ మర్రిపాడు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తల రత్నయ్య, కస్తూర్బా గాంధీ స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు వారి సిబ్బంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మావతి, వారి సిబ్బంది విద్యార్థునులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ కె.రామస్వామికి అభినందనలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) కావలి డివిజన్ అధ్యక్షులు పిడుగు వెంకటరమణయ్య ఆధ్వర్యంలో శుక్రవారం, కందుకూరు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సమావేశ మందిరం నందు నూతనంగా కావలి ఐఎంఏ అధ్యక్షులుగా ఎన్నికైన ప్రముఖ కీళ్ళు, ఎముకల, నరాల వైద్య నిపుణులు డా కందుకూరు రామస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి, శుభాభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు పీవీ రమణయ్య మాట్లాడుతూ.. కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యులకు ఒక గైడులా ఉపయోగపడుతుందని అనడంలో సందేహం లేదని, కావలి బ్రాంచ్ ఐఎంఏని ఇంకా ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్తారు అనడంలో అతిశయోక్తి లేదన్నారు. వైద్యులకు కావలసిన సలహాలు, సహాయ, సహకారాలు అందిస్తూ, వైద్య విధానంలో నూతన ప్రక్రియలు తెలియజేసేందుకు కూడా ఐఎంఏ ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. ఇంకా వారి సమస్యలను పరిష్కరించడంలో కూడా ముందుంటుందని, అన్ని సంఘాల కన్నా ఐఎంఏ కావలిలో ప్రత్యేక గౌరవం, గుర్తింపు ఉందని కొనియాడారు. వైద్యుల సంక్షేమానికి కృషి చేయడంలో కావలి ఐఎంఏ ముందుంటుందని పేర్కొన్నారు. అనంతరం కావలి ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రామస్వామి మాట్లాడుతూ.. గ్రామీణ వైద్యులు గ్రామాలలో ప్రాథమిక వైద్య సేవలు అందిస్తూ, క్లిష్టతరమైన, కష్టతరమైన, అత్యవసర కేసులను దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి గాని, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి గానీ రెఫర్ చేసి, రోగి ప్రాణాలను నిలబెట్టాలని, గ్రామీణ వైద్యులు ప్రాథమిక వైద్య సేవలు మాత్రమే అందించి, సత్వరం వారికి మెరుగైన చికిత్స కొరకు దగ్గర్లోని ఆసుపత్రికి సిఫారస్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి షేక్ జిలాని, నాయకులు ఓట్టూరు మస్తానయ్య, ఏల్చూరు వెంకట చలపతిరావు, మొగిలి దయాకర్ రావు, మంచికలపాటి సాయినాథ్ సింగ్, పి.సుబ్బరాయులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో జ్యోతిరావు పూలే 135 వర్ధంతి వేడుకలను కావలి నియోజకవర్గ ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు ఆర్టీసీ బస్టాండు దగ్గర ఉన్న జ్యోతిరావు పూలే కంసం విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల హక్కులకై పోరాడింది జ్యోతిరావు బాపులే మాత్రమేనని స్వాతంత్ర పోరాటాలకు ముందే కృషి చేసింది వారేనని తెలిపారు. ప్రతి ఒక్కరూ పూలే యొక్క ఆశయ సాధనకు కృషి చేయాలని వారి మార్గంలోనే నడవాలని వారు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాయింట్ కలెక్టర్ సన్మానించిన సర్పంచ్ దంపతులు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లను కావలి ఆర్టీవో వంశీకృష్ణను కలిసి స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వింజమూరు సర్పంచ్ ఎం.సుజనా, ఎన్.రాయుడు దంపతులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు వింజమూరు పంచాయతీ సంబంధించిన సమస్యలను పరిష్కరించగలరని వారి దృష్టికి తీసుకెళ్లారు పంచాయతీ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎస్ఎం హమీద్ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సీపీఐ సౌత్ మోపూర్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సమావేశం



- గ్రామంలో పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా కార్యాచరణ : సీపీఐ
- సీపీఐ రాష్ట్ర సీనియర్ నాయకులు పముజుల దశరథ రామయ్య

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం లోని సౌత్ మోపూర్ గ్రామం నందు కామ్రేడ్ పముజుల దశరథ రామయ్య నివాసంలో సౌత్ మోపూర్ గ్రామ సిపిఐ శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కనుపూరు రమణయ్య అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ సీనియర్ నాయకులు పముజుల దశరథ రామయ్య పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం భవిష్యత్తులో రానున్న పంచాయితీ ఎన్నికలలో సీపీఐ పాత్ర గురించి సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం గ్రామ అభివృద్ధి కోసం అందరం ఐక్యంగా ఉండే అభివృద్ధి వైపు గ్రామాన్ని నడిపించాలన్నారు. అదేవిధంగా గ్రామ ఉప సర్పంచ్ చల్లా నరసయ్య మాట్లాడుతూ.. సౌత్ మోపూర్ గ్రామంలో హై స్కూల్, జూనియర్ కళాశాల, వెటర్నరీ హాస్పిటల్, ప్రజా వైద్యశాల తో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నోచుకోని నియోజకవర్గంలో నెంబర్ వన్ గ్రామంగా నిలిచిందంటే దానికి సీపీఐ పాలనే నిదర్శనం అన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజలందరూ సీపీఐని బలపరిచి పంచాయతీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సీపీఐ నెల్లూరు రూరల్ మండలం సహాయ కార్యదర్శి ఆదినారాయణ మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోనీ ప్రజలకు సౌత్ మోపూర్ గ్రామంలో జరిగినటువంటి అభివృద్ధినీ వివరిస్తూ ఆ గ్రామాలలో నోచుకోనటువంటి అభివృద్ధి పనులను ఎండగట్టి రానున్న పంచాయతీ ఎన్నికలలో నెల్లూరు రూరల్ లోని పలు గ్రామాలలో కూడా సీపీఐ పంచాయతీ ఎన్నికలలో పోటీకి సిద్ధమయ్యే విధంగా కార్యాచరణ రూపుదిద్దుకొని గ్రామాల లోనీ పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సౌత్ మోపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పముజుల వనజాక్షమ్మ, ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పముజుల హరి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కీలుకుప్ప రాజగోపాల్, కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కండే శివప్రసాద్, ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మన్నెం రాంబాబు, సౌత్ మోపూర్ గ్రామ శాఖ కార్యదర్శి సాదేపల్లి శ్రీరాములులతో పాటు సిపిఐ గ్రామ సభ్యులు 32 మంది పాల్గొన్నారు.

# మీకు అండగా నేనుంటా.. ఎమ్మెల్యే కాకర్ల



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలానికి కూతవేటు దూరంలో ఉన్న జీబీకేఆర్ ఎస్టీ కాలనీ వాసులకి సంబంధించిన సీజేఎఫ్ఎస్ భూములు నుడా ఆధీనంలోకి పోవడంతో మాకు జీవనాధారం పోయిందంటూ ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ దగ్గర కాలనీవాసులు వాపోయారు. భూములను పరిశీలించడానికి వచ్చిన జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లతో కలిసి ఎమ్మెల్యే పలు విషయాలను చర్చించారు. రికార్డులను మరోసారి పరిశీలించి, వారికి మనం అండగా నిలబడాలని తెలియజేశారు. వారికి జీవనాధారం కోల్పోకుండా చూసే బాధ్యత మన మీద ఉందన్నారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. మీ భూములు ఎక్కడికి పోవని, అర్హులైన ప్రతి ఒక్కరికి భూ కేటాయింపు చేస్తామని హామీ ఇచ్చారు. సాగు చేసే ప్రతి ఒక్కరికి భూ కేటాయింపులో అన్యాయం జరగదని, రెవెన్యూ రికార్డులు పరిశీలించి మీకు న్యాయం జరిగేలా చూస్తానని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కే.శ్రీనివాసరెడ్డి తాసిల్దార్ హమీద్ మండల దేశం కన్వీనర్ గూడా నర్సారెడ్డి సొసైటీ చైర్మన్ వెంకటేశ్వర్లు యాదవ్ మాజీ సొసైటీ అధ్యక్షులు జూపల్లి రాజారావు వెంగప్ప నాయుడు బిజ్జం కృష్ణారెడ్డి చంద్రబాబు ఏకశిరి భవాని బాధితులు తదితరులు ఉన్నారు.

# అధ్యక్ష పదవికి ప్రజాభిప్రాయ సేకరణ




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి అభిప్రాయ సేకరణ తమిళనాడు రాష్ట్రం వేల్చేరి ఎమ్మెల్యే, నెల్లూరు కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ పరిశీలకులు మౌలాల ముఖ్యఅతిథిగా వింజమూరుకు విచ్చేశారు. స్థానిక గోనుగుంట రామయ్య శెట్టి కళ్యాణ మండపంలో ఉదయగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంస్థ గత నిర్మాణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. పార్టీ కార్యక్రమానికి విచ్చేసిన నేతలతో మహిళా మణులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతంకు ప్రతి జిల్లా నూతన అధ్యక్షులను ప్రజాభిప్రాయం మేరకు ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. దాంతో పార్టీ పటిష్టంగా ముందుకు నడిపించే నాయకుడు నీ ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల గ్రామాల కమిటీ అధ్యక్షులు విచ్చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాల్సిన సమయం ఆసన్నం అయిందని వారు తెలిపారు. అనంతరం మండలాల వారీగా నేతలను నేతల ప్రజాభిప్రాయాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవకుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులు మద్దూరు రాజగోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ జగదీష్ రెడ్డి, అన్ని మండలాల కన్వీనర్లు కోఆర్డినేటర్లు నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

# మహాత్మా జ్యోతిరావు పూలేకి ఘన నివాళి : జనసేన



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా నెల్లూరు జిల్లా జనసేన నాయకులు కార్యకర్తలు గోమతి నగర్ జనసేన కార్యాలయం ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి ఘనంగా నివాళు లర్పించారు. పెద్ద సంఖ్యలో నాయకులు, యువజనులు పాల్గొని పూలే విగ్రహానికి పూలమాలలు సమర్పించి తమ గౌరవాన్ని తెలియజేశారు. పూలే సేవలను స్మరించుకున్న జనసేన నాయకులు ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున్ యదవ్ మాట్లాడుతూ.. మహాత్మా పూలే కుల వివక్ష నిర్మూలన, అంటరానితనం నివారణ కోసం చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. మహిళా విద్యకు ఆయన ఇచ్చిన ప్రాము ఖ్యతను, సమాజ పురోగతికి ఆయన వేసిన పునాది రాళ్లను ప్రస్తావించారు. జనసేన పార్టీ సిద్ధాంతాలలో పూలే ఆశయాలు ప్రతిఫలిస్తాయని, కులాలను కలుపుకునే సామాజిక సౌహార్దం జనసేన ప్రస్థానానికి మూల స్తంభమని నాయకులు చెప్పారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే చేసిన ఆదర్శప్రాయ పోరాటం నేటి తరానికి ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జనసేన పార్టీ సామాజిక సమానత్వం పట్ల తన నిబద్ధతను మరోసారి వెల్లడిస్తూ, మహాత్మా జ్యోతిరావు పూలే చూపిన మార్గంలో ముందుకు సాగేందుకు తమ సంకల్పాన్ని పునరుద్ఘాటించింది. ఈ కార్యక్రమంలో గునుకుల కిషోర్, చంద్రశేఖర్‌రెడ్డి, సుధా మాధవ్, గుర్రం కిషోర్, పెనేటి శ్రీకాంత్, పవన్ యాదవ్, వర్షాచలం రాజేష్, పప్పు సాయి, శ్రీను ముదిరాజ్, ప్రశాంత్, బాలు, కృష్ణ మోహన్ రెడ్డి, వర్షన్, నరహరి, చంటి, భరత్, ఆఫీసు ఇన్‌ఛార్జ్ జమీర్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరును నెల్లూరు జిల్లాలో కలపాలని బీజేపీ డిమాండ్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలో కలపాలని బీజేపీ రాష్ట్ర సీనియర్ నేత పెర్నాటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. జిల్లాల ఏర్పాటు ప్రిలిమినరీ గెజిట్ పై అభ్యంతర పత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో ఏటకు సమర్పించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ.. గూడూరు నెల్లూరు జిల్లాలో కలపాలని ప్రజల మనోగతం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి స్థాయిలో హామీని విస్మరించడన్ని గూడూరు ప్రజల జీర్ణించుకో లేకుండా ఉన్నారని రంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గూడూరు వాసులు నెల్లూరు జిల్లా సంస్కృతి సాంప్రదాయాలు బంధాలు బాంధవ్యాలతో ముడిపడి ఉన్నారు. నెల్లూరు భాషలో ఉన్న యాసతో గూడూరు ప్రజలు మమైకమై వున్నారు. జగన్ ప్రభుత్వం నెల్లూరు నుండి గూడూరు వేరుచేసి తప్పు చేసింది. అదే తప్పును చంద్రబాబునాయుడు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని అభ్యంతర పత్రాన్ని ఏటకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు మిడతల రమేష్, నరాల సుబ్బారెడ్డి, సృజన, పద్మ, టి.శ్రీనివాసులు, ఏవి సుబ్బయ్య, నారాయణ యాదవ్, బుధవరపు బాలాజీ, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వింజమూరు అన్నా క్యాంటీన్ నిర్మాణాలను పరిశీలన



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పట్టణంలోని నిర్మిస్తున్న అన్నా క్యాంటీన్ పనులను ఎమ్మెల్యే కాకర్ల సురేష్, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. 65 లక్షలు వ్యయంతో అన్నా క్యాంటీన్ నిర్మాణాన్ని చేపట్టి తుదిదశకు చేరుకున్నట్లు తెలియజేశారు. ఇంకా మిగిలి ఉన్న పనులను కాంట్రాక్టర్‌ను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఫోన్లో అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పూర్తి చేయాలని తెలియజేశారు. అన్నార్తుల ఆకలి తీర్చడానికి ఈ అన్న క్యాంటీన్ ఎంతగానో ఉపయోగపడు తుందని వారు అభిప్రాయపడ్డారు. ఆహ్లాదకర మైన వాతావరణంలో అన్నా కాంటీన్ ఏర్పాటు చేయడం శుభపరిణామన్నారు. ఈ క్యాంటీన్ ఏర్పాటుతో వింజమూరు పరిసర ప్రాంతాల కార్మిక సోదరులకు పేద వర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఎన్నో పనుల మీద వింజమూరుకు వస్తుంటారని ఆకలి సమయంలో ఆకలి తీర్చేందుకు ఈ అన్నా క్యాంటీన్ అన్నార్తిగా ఆదుకుంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వంశీకృష్ణ, తహసిల్దార్ హమీద్, ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకటేశ్వర్లు యాదవ్ మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు కలిగిరి మండల కన్వీనర్ బిజ్జం కృష్ణారెడ్డి సర్పంచ్ వెంగళ నాయుడు కొండాపురం మండలం కన్వీనర్ పి.చంద్రబాబు ఇతర నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఎన్టీఆర్ అభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం తోట పల్లి గూడూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబి రాన్ని ఏర్పాటు చేశారు. వైద్య శిబిరంలో గ్రామస్థులకు వివిధ రకాల ఆరో గ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు. ఈ కార్య క్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు వీఎస్ కృష్ణప్రసాద్, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాధికారిణి పీఎస్ విజయమ్మ, ఉపాధ్యాయులు బాపనయ్య, నిరంజన్ రావు, బాలాజీ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఉచిత వైద్యం అందించినందుకు గ్రామస్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## పెరుగు రామకృష్ణకు వీఎస్‌యూ ఘన సన్మానం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** ప్రతిష్ఠాత్మక సార్క్ సాహిత్య పురస్కారం-2025 అందుకున్న తొలి తెలుగు రచయితగా నిలిచిన డాక్టర్ పెరుగు రామకృష్ణను విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం శుక్రవారం ఘనంగా సత్కరించింది. వర్సిటీ పరిపాలన భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు ఆయనకు శాలువా కప్పి సన్మానం చేసి అభినందనలు తెలిపారు. వైస్ చాన్సలర్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ వేదికపై తెలుగు భాష ప్రతిష్ఠను నిలబెట్టిన ప్రముఖ రచయిత డాక్టర్ రామకృష్ణ ఈ అవార్డుతో తెలుగువారి గౌరవాన్ని పెంచారు, అని పేర్కొ న్నారు. డాక్టర్ రామకృష్ణ సార్క్ రచయితల విలువైన పుస్తక సంపుటిని విశ్వవిద్యాలయానికి బహూకరించారు. కార్యక్రమంలో తెలుగు విభాగాధి పతి డాక్టర్ మైల త్యాగరాజు, అధ్యాపకులు డాక్టర్ సి.రాజారామ్, డాక్టర్ టి.విమల తదితరులు పాల్గొని రామకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఏపీఎన్‌జీఓ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏపీ ఎన్‌జీఓ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మకూరు డివిజన్ పరిధిలోని ఏఎస్‌పేట మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని ప్రభుత్వ ఉద్యోగులను కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ మేరకు ఏఎస్ పేట మండల తహసీల్దార్ అనిల్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ప్రసన్న కుమారి, ఏవో రేణుక ఇతర సిబ్బందికి ఏపీ ఎన్‌జీఓ సభ్యత్వం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డివిజన్ ప్రెసిడెంట్ బి.శైలజ, అసోసియేట్ ప్రెసిడెంట్ ఆర్వి సుబ్బయ్య, ట్రెజరర్ సుప్రియ ఫార్మసీ ఆఫీసర్ బి.హైమావతి తదితరులు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గొట్టిపాటి అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే కాకర్ల



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలం గట్టుపల్లి పంచాయతీ పరిధిలోని చింతలపాలెంలో శుక్రవారం జరిగిన గొట్టిపాటి ప్రసాద్ నాయుడు అంత్యక్రియలకు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరై, పుష్పమాల సమర్పించి గౌరవప్రదంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఆకస్మి కంగా చోటుచేసుకున్న ఈ విషాద సంఘటన పట్ల లోతైన విచారాన్ని వ్యక్తం చేస్తూ, వారి పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిం చారు. ప్రసాద్ నాయుడు కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే సుమారు అరగంట పాటు మాట్లాడి, ఈ కష్టసమయంలో ధైర్యం నింపుతూ వారి పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబం ఎదుర్కొంటున్న మానసిక, సామాజిక భారాన్ని అర్థం చేసుకుని, ఎల్లవేళలా తమ అండదండలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ దారుణ హత్యకు కారణమైన నింది తులపై కఠినమైన చర్యలు తీసుకునేలా అధికారులతో మాట్లాడి న్యాయం సాధికారికం అవుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, స్థానికులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై గొట్టిపాటి ప్రసాద్ నాయుడుకి కడసారి వీడ్కోలు పలికారు.

## వ్యాసరచన పోటీలలో వెటర్నరీ విద్యార్థికి ప్రథమ బహుమతి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** హైదరాబాద్ వ్యవసాయ కళాశాల వేదికగా జరిగిన పౌల్ట్రీ ఎక్స్పో సదస్సులో తిరుపతి వెటర్నరీ కళాశాల విద్యార్థి ప్రథమ బహుమతి దక్కించుకున్నారు. కోళ్లలో సంక్రమించే కోకో డియూసెస్ అనే వ్యాధి నివారణ యాజమాన్య పద్ధతులపై ప్రత్యేక వ్యాఛరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో జాతీయ వ్యాప్తంగా 95 మంది పోటీ పడగా ఎస్వీ వెటర్నరీ కళాశాల విద్యార్థిని అవలిన్ ప్రియదర్శిని అనే విద్యార్థిని ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ మేరకు శుక్రవారం వెటర్నరీ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జగపతి రామయ్య, అధ్యాపకులు విద్యార్థిని ఘనంగా అభినందించారు.





## 6 లోపు పదిపరీక్ష ఫీజు చెల్లించాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు వచ్చేనెల 6 తేదీ లోపు పరీక్ష పీజీ చెల్లించాలని డీఈఓ కేవీఎన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, టిటిడి, ప్రవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకు శుక్రవారం ఆదేశాలుజారీ చేశారు. అపరాధ రుసుం రూ.50తో 9తేదీ వరకు గడువు ఉంటుందన్నారు. రూ.200 అపరాధ రుసుంతో 12 వరకు, రూ.500 అపరాధ రుసుంతో డిసెంబర్ 15వరకు గడువు విధించినట్లు ఆయన తెలియజేశారు. ఈమేరకు పాఠశాలల యాజమాన్యం విద్యార్థులను అప్రమత్తం చేయాలన్నారు.

## బారా షాహిద్ దర్గాలో రెహమాన్ ప్రత్యేక ప్రార్థనలు



**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** నెల్లూరులోని స్వర్ణాల చెరువు ఒడ్డున ఉన్న బారా షాహిద్ దర్గాలో చిట్టమూరు మండల మైనారిటీ నాయకులు షేక్ అబ్దుల్ రెహమాన్ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం ప్రత్యేకం కావడంతో బారా షాహిద్ దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ముస్లిం మత పెద్దలు రెహమాన్‌ను దుశ్శాలువాతో సత్కరించి, గంధం పంపిణీ చేశారు.

## జయమ్మ అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే బియ్యపు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాతృమూర్తి చెవిరెడ్డి జయమ్మ మృతి చెందారు, వారి పార్థివ దేహానికి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి దంపతులు నివాళు లర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ అంత్యక్రియలకు శ్రీకాళహస్తి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లాప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, బర్రి సుదర్శన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు బంధుమిత్రులు హాజరై తుది వీడ్కోలు పలికారు.



## పేటలో అధ్వానంగా ఆర్అండ్‌బి రోడ్లు

### వాహన దారులకు తప్పని కష్టాలు

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లో ఆర్అండ్‌బి అద్వానంగా ఉండంతో వాహనదారులు పలు ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. సూళ్లూరుపేట హెూలీ క్రాస్ నుండి అయ్యప్ప గుడి వరకు ఆర్ అండ్ బి రోడ్డు అస్తవ్యస్థంగా తయారైంది రోడ్లు గుంటలు పడి పోయినప్పటికి సంబంధిత అధికారు లు పట్టించుకోకపోవడంతో ఇటు ప్రయా ణికులు, అటు వాహన దారులు పలు ప్రమాదాలకు గురౌతున్నారు. అదేవిదంగా కోట పోలూరు మీదుగా వాకాడు, కోటకు పోయె రోడ్డు పరిస్థితి మరిదారుణంగా ఉంది. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవతీసుకుని మరారమ్మతులు చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



## ఘనంగా మహాత్మ జ్యోతిరావ్ పూలే వర్ధంతి

**రొంపిచెర్ల-మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల మండల కేంద్రంలోని బస్టాండు ఆవరణంలో మహాత్మ జ్యోతిరావ్ పూలే వర్ధంతిని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. విద్యావేత్త డాక్టర్ టి.రఘునాథ్ మాట్లాడుతూ సమాజంలోని అంటరానితనాన్ని రూపుమాపడంలో జ్యోతిరావుపూలే కృషి ఎనలేనిదన్నారు. స్త్రీవిద్యను ప్రోత్సహించడంతో పాటు చదువుకోవడానికి వీలుగా వసతి గృహాలను ఏర్పాటు చేసి స్త్రీల విద్యాభ్యాసం కోసం కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు జల్లు గిరిబాబు, ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ఎన్. ఓబులేసు, సీనియర్ సిటిజన్ రాజన్న, ఎం.జగన్ మోహన్, గిరి ప్రసాద్, మైనార్టీ నాయకులు సైఫుల్లా ఖాన్, ఆటో యూనియన్ నాయకులు నాగయ్య, సుబ్రహ్మణ్యం, భాస్కర పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రజాదర్బార్ లక్ష్యం

### రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మ

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ప్రజలసమస్యలను పరిష్కరించడమే ప్రజా దర్బార్ యొక్క లక్ష్యమని రాష్ట్రగ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మ తెలిపారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే స్వగృహం వద్ద సుగుణమ్మ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరుపతి నియోజకవర్గంలోని పలు డివిజన్లకు చెందిన ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో సుగుణమ్మకు అందజేశారు. మొత్తం 59 అర్జీలు వచ్చాయని, ఇంటి స్థలాలకోసం, పెన్షన్‌ల కోసం, ఇంటిస్థలాల కోసం, రేషన్ కార్డుల కొరకు, విద్యుత్ స్తంభం తొలగించడం వంటి వాటితో పాటు మరికొన్ని సమస్యలు అర్జీల రూపంలో వచ్చాయన్నారు. అనంతరం మీడియాతో సుగుణమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందని, తము కూడా ప్రతివారం తమ స్వగృహం వద్ద నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కు ప్రజలు విశేష సంఖ్యలో పాల్గొని సమస్యలను విన్నవిస్తున్నారని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు పురమాయించి వెంటనే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపడుతున్నామన్నారు. మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఇప్పటికే 90% పథకాలు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వాన్ని దేనిని తెలిపారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు దంపూరి భాస్కర్ యాదవ్, పుష్పావతి యాదవ్, బుల్లెట్ రమణ, టిడిపిరాష్ట్ర అధికారప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, టిడిపి నగర అధ్యక్షులు వట్టికుంట చిన్నబాబు, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర, టిడిపి రాష్ట్ర బీసీనేత బిజేకృష్ణయాదవ్, సుబ్రహ్మణ్యం, రాజారాం, విశ్వనాథం, నాగరాజు, తులసి, హేమావతి, సూర్య కుమారి,మునిచంద్ర పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## జాతీయస్థాయి పోటీలకు ఎస్వీడబ్ల్యూ విద్యార్థినులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా జోహరాపురం వేదికగా ఈనెల 21 నుంచి మూడు రోజుల పాటు జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పద్మావతి జూనియర్ కళాశాల విద్యార్థినులు సీఈసీ రెండవ సంవత్సరం చదువుతున్న ఎం.లిఖిత, బీ.లోహిత ప్రతిభ కనబరచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అలాగే రాజమండ్రి వేదికగా ఈనెల 24వ తేదీ నుంచి రెండు రోజుల పాటు జరిగిన అండ్-17 ఏపీ ఇంటర్ డిస్ట్రిక్ట్ పోటీలలో బైపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న హంపీ, సీఈసీ చదువుతున్న సౌమ్య పాల్గొని కాంస్య పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. శుక్రవారం జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను ప్రిన్సిపల్ డాక్టర్ భువనేశ్వరి ప్రత్యేకంగా అభినందించారు. ఆమె మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణమని విద్యార్థులను అకడమిక్ విద్యతో పాటు క్రీడలలో కళాశాల వెన్నుతట్టి ప్రోత్సహిస్తోందని తెలిపారు. పీడీ సాయి సుమతి కృషి అభినందనీయమని కొనియాడారు.



## పక్కా గృహాల ఆన్లైన్ నమోదు వేగవంతం... 90 శాతం పూర్తి

సూర్య ఎఫెక్ట్

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** పక్కా గృహాలకు ఆన్‌లైన్‌లో నమోదు కాకుంటే అనర్హులే శీర్షికన గురువారం నేటి దినపత్రిక సూర్యలో వచ్చిన వార్తా కథనానికి అధికారులు స్పందించారు. పక్క గృహాల ఆన్లైన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేశారు. రెండు రోజుల్లోనే 90శాతం పూర్తి చేసినట్లు గృహ నిర్మాణ శాఖ ఏఈ సుధీర్ తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మండలంలో 2000కు పైగా అర్హులైన పక్కా గృహ నిర్మాణ లబ్ధిదారుల వివరాలు ఆన్లైన్ నమోదు తప్పనిసరి చేయడంతో బుధవారం వరకు లబ్ధిదారుల వివరాలు 50 శాతం మాత్రమే నమోదు కావడంపై లబ్ధిదారుల్లో ఆందోళన వ్యక్తమైంది.దీనిపై నేటి దినపత్రిక సూర్యలో వార్తా కథనం ప్రచురితం కావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. గురు,శుక్రవారాల్లో 23 పంచాయతీల పరిధిలో ప్రతి గ్రామంలో ప్రత్యేక అధికారులతో ప్రత్యేకంగా దృష్టి సారించి ఇంటింటికి సర్వే నిర్వహించి శుక్రవారం సాయంత్రానికి 90శాతం వరకు ఆన్లైన్ నమోదు ప్రక్రియను పూర్తి చేసినట్లు ఏఈ సుధీర్,అధికారులు తెలిపారు. శుక్రవారం ఎల్లసిరి ఎగువ గిరిజన కాలనీలో ఇంటింటి సర్వేలో పాల్గొన్న సుధీర్ మిగిలిన 10 శాతం ఆన్లైన్ నమోదును శనివారం పూర్తి చేస్తామని మేజర్‌న్యూస్‌కు తెలిపారు.



## ప్రజలు ఇచ్చిన అర్జీలకు 15 రోజులలో పరిష్కారం: ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో ప్రజా సమస్యలు పరిష్కార వేదికను ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని వివిధ మండలాలు నుండి స్వయంగా ఎమ్మెల్యేకి వినతి పత్రాలు సమర్పించారు. ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించాల్సిందిగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశించారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కొత్త రకంగా గ్రీవెన్స్‌కి సంబంధించి ఒక ఫామ్ రూపొందించామని ఈ ఫామ్ సంబంధింత అధికారులకు పంపి 15రోజుల్లో పరిష్కరించేవిధంగా ఏర్పాటు చేశామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం రాగానే ఊరందరు సమీపంలో నిర్మించిన టిటిడి కళ్యాణ మండపంను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజలందరూ సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఫేక్ మెసేజ్లను యాప్లను డౌన్లోడ్ చేయవద్దని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి విజయ్ కుమార్, రూరల్ మండలం అధ్యక్షులు అత్యంతల కృష్ణ యాదవ్, తొట్టంబేడు మండలం పార్టీ అధ్యక్షులు ఆర్ మునిరాజానాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీకేంద్రంలో ఘనంగా చిన్నారి జన్మదినోత్సవం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెం ఎస్టీకాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో ఓ గిరిజన చిన్నారి జన్మదినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్త ఏ.మస్తానమ్మ ఆహ్వానం మేరకు నిత్యాన్నదాత, శ్రీ సాంబశివచారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి అతిధిగా హాజరయ్యారు. ఆ చిన్నారి నవ్యశ్రీ చేత కేక్‌కట్‌చేయించి అందరికీ పంచిపెట్టారు. నవ్యశ్రీని పసరమేశ్వరరెడ్డి ఆశీర్వదించి నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో విలసిల్లాలని, ఉన్నత చదువులతో ఉజ్వల భవిష్యత్తు పొందాలని ఆయన ఆశీర్వదించారు. గిరిజన చిన్నారి నవ్యశ్రీ జన్మదినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడంపట్ల కాలనీవాసుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. కంచికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన అంగన్‌వాడీ కార్యకర్త మస్తానమ్మ ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి ఆయన చేస్తున్న విస్తృత సామాజికసేవలను గురించి కొనియాడారు. తమ అంగన్‌వాడీ కేంద్రంలో



గర్భిణీలు కూర్చుకునేందుకు బెంచీలు అవసరమని ఆమె పరమేశ్వరరెడ్డికి తెలుపగా త్వరలో ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాకుటూరు శివాలయం భూములపై కాకాణి ఆరోపణలు అసత్యం




## వాస్తవాలు బయటపెట్టిన రావూరు రాధాకృష్ణమ నాయుడు

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరు శివాలయం భూములపై కాకాణి గోవర్ధన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అసత్యమని, రాజకీయ ప్రయోజనాల కోసం చేసిన దుష్ప్రచారమని చవటపాళెం పీఏసీఎస్ చైర్మన్, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరు రాధాకృష్ణమ నాయుడు వెల్లడించారు. శివాలయ భూముల అసలు వాస్తవాలను వివరించారు. రాధాకృష్ణమ నాయుడు మాట్లాడుతూ.. కాకుటూరులోని శివాలయం కోసం 1980లో 48 సెంట్ల భూమిని ఒక దాత అప్పగించారని, శివాలయం పరిసరాల్లో పూర్వం వ్యవసాయ భూములుండేవని, తరువాత అవి రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారినట్లు తెలిపారు. శివాలయం దక్షిణ వైపున ఉన్న మట్టిబాటను గ్రామస్తుల అవసరాల నిమిత్తం సిమెంట్ రోడ్డుగా మార్చినట్లు వివరించారు. గేటు ఏర్పాటులో భాగంగా రియల్టర్లు 5 సెంట్లు తీసుకుని, ప్రత్యామ్నాయంగా తూర్పున 4 సెంట్లు దేవస్థానానికి ఇచ్చారని చెప్పారు. అలాగే ఆలయానికి చెందిన 9 సెంట్ల భూమిని జాతీయ రహదారి నిర్మాణం కోసం ప్రభుత్వం సేకరించింది, దానికి సంబంధించిన పరిహారం ఇప్పటికీ పెండింగ్‌లో ఉందని అన్నారు.గ్రామస్తులు, రైతులు, ఆలయ నిర్వాహకులు కలిసి చర్చించి దేవస్థానం అభివృద్ధికి రూ.40 లక్షలు సమీకరించాలని, రాజకీయాలకు అతీతంగా కమిటీ ఏర్పాటు చేసి శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ పేరిట బ్యాంక్ ఖాతా ప్రారంభించే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఈ వ్యవహారానికి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ఏ విధమైన సంబంధం లేదని స్పష్టం చేసిన రాధాకృష్ణమ నాయుడు, కాకాణి చేస్తున్న ఆరోపణలు ప్రజలను తప్పుదారి పట్టించే ఉద్దేశంతో చేసినవేనని తీవ్రంగా విమర్శించారు. గతంలో కూడా నకిలీ పత్రాలు సృష్టించి సోమిరెడ్డిపై తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తి ఇదేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రావూరు రాధాకృష్ణమ నాయుడు, వెంకటాచలం మండల అధ్యక్షుడు ఘట్టం రెడ్డి రాధాకృష్ణారెడ్డి, సర్వేపల్లి కెనాల్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ చల్లా నాగార్జున రెడ్డి, మురళీధర్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# కనుమరుగవుతున్న కళారూపాలు.. ఆదరణ తగ్గిన గంగిరెద్దులులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సమాజంలో క్రమాణా ప్రాచీన కళారూపాలు కనుమరుగవుతున్నాయి. జానపదకళలు, ప్రాచీన సాంప్రదాయ కళలు, ఆటలు, క్రీడలు అంతరించిపోతుండగా రంగస్థల నాటకాలను ఆదరణ గణనీయంగా తగ్గింది. బుర్రకథలు, హరి కథలు, ఒగ్గు కథలు, జానపదగేయాలాపనలు, జానపద నృత్యాలు కానరావడం లేదు. రంగస్థల నాటకాలకు ఆదరణ బాగా తగ్గిపోయింది. ఎంతోకొంత భక్తి చింతామణి రంగస్థల నాటకానికి ఆదరణ ఉండగా గత ప్రభుత్వం చింతామణి నాటకప్రదర్శనను రద్దు చేసింది. దాంతో పలువురు కళాకారులు ఉపాధికోల్పోయారు. తోలుబొమ్మలాటలు, వీధినాటకాలు, చెక్క భజనలు, యక్షగానాలు, అంతరించి పోయాయి. పండరిభజనలు, కోలాటాలు అక్కడక్కడా కన్పిస్తున్నాయి. గతంలోలాగా కబడ్డీ, ఖోఖో, చెడుగుడు, బొంగరాలు, చెమ్మచెక్క, కుందుడుగుమ్ము, పరుగు పందాలు, గోలీలాటలు, బిళ్ళంగోడు, పులిజూదం, కోతికొమ్మచ్చి, చదరంగం, కూతాట, తదితర ఆటలు కానరావడం లేదు. ఇదిలా ఉండగా గంగిరెద్దులాటలు, గొబ్బెమ్మలు, కాటికపాపన్నలు, హరిదాసులు కూడా కానరావడం లేదు. వేములస్వామిగుర్రాలు కానరావడం లేదు. సంక్రాంతి సందర్భంగా హరిదాసులు, గంగిరెద్దులు, పగటివేషగాళ్ళు కానరావడం లేదు. ఆదివారం ఆత్మకూరుకు ఒక గంగిరెద్దుతో ఆ ఎద్దును ఆడించేవ్యక్తి రాగా ఆయనను పలకరిస్తే తమకు ఆదరణ బాగా తగ్గిందని, గతంలో తమ కుటుంబాలు గంగిరెద్దులాటల ద్వారా జీవనం సాగించేవారని, నేడు నిరాశాజనకంగా మారిందని, గంగిరెద్దుల కులస్థులమైన తాము ఇంకా కొందరం తమ వృత్తిగా కొనసాగిస్తున్నామని, తమ బిడ్డలు చదువువైపు మళ్ళించామని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా మార్కాపురంకు చెందిన కొమ్మా వెంకటేశ్వర్లు గంగిరెద్దును అలంకరించుకొని ఇంటింటికొచ్చి ఎద్దును ఆడిస్తూ సంభావనలు అడుగుతుండగా జనాలు పెద్దగా స్పందించడం, తిలకించడం, సంభావనలు ఇవ్వడం కానరాలేదు. గతంలో గంగిరెద్దులతో గ్రామాల్లో కూడళ్ళలో రెండు ఎద్దులు



రాముడు, సీత అంటూ వివాహం జరిపినట్లుగా ఆటలాడిస్తుంటే జనాలు గుమికూడి తిలకించేవారు. నేడు ఆ ఎద్దులతో ఇంటికి తిరిగి యాచన చేసే పరిస్థితి ఏర్పడింది. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మార్కాపురంలో తమ కులస్థులం 300కుటుంబాల వారం ఉన్నామని, తమ తరంవారం మాత్రం నెల్లూరు, ప్రకాశం, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో పర్యటిస్తూ అరాకొరగా గంగిరెద్దులతో సంభావనలు స్వీకరించి వెళుతున్నామని, ఆశించినమేరకు ఫలితం ఉండడం లేదని ఆయన వివరించాడు. ప్రభుత్వపరంగా ఉత్సవాల్లో తమ గంగిరెద్దుల ప్రదర్శనలు ఏర్పాటుకు అవకాశం కల్పిస్తే తమకు తగినవిధంగా జీవనోపాధి లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. గతంలో ఏడాదిలో 75శాతం రోజులు స్వగ్రామం వదిలి వివిధ ప్రాంతాల్లో గంగిరెద్దులతో ఆటలాడిస్తుండేవారమని, నేడు ఆపరిస్థితి లేదని, వృత్తిని వదులుకోలేక కొంతమేరకు కొనసాగిస్తున్నామని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

# గిరిజన కుటుంబాలకు సాయం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని వల్లూరు గిరిజన కాలనీ కుటుంబాలకు స్వచ్ఛంద సంస్థ అయినటువంటి చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. మొంథా తుఫాన్ నేపథ్యంలో నష్టపోయిన ఆ కుటుంబాలకు సర్వే చేసి సొసైటీ ప్రతినిధులు సాయం చేయడం జరిగింది. స్థానిక ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడారు. మండలంలోని ఏడు గ్రామాల్లో 188 మంది గిరిజన కుటుంబాలకు సాయం చేసినట్లు తెలియజేశారు. అదేవిధంగా బాల్య వివాహాలపై అవగాహన కల్పించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు తుమ్మల శ్రీనాథ్, శివయ్య వల్లూరు బాష, హరి వినోద్, శ్రీకాంత్, సచివాలయం అధికారులు, డిసార్టర్ గంటా రవి, ఆర్గనైజర్లు గురుదేవి, సుజిత్, సుమంత్, మున్వర్ సుల్తానా, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కోలాహాలంగా మారిన కలుగోళమ్మ దేవస్థానం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కి ఇటీవల అనారోగ్యంతో బైపాస్ సర్జరీ విజయవంతంగా ముగిసింది. కావలి పట్టణంలోని వారి అభిమానులు వైఎస్ఆర్సిపి నాయకులు రూరల్ మండలాల్లో పెద్ద ఎత్తున ప్రతాపరెడ్డి క్షేమంగా ప్రజల మధ్యలోకి ఆరోగ్యవంతులుగా రావాలని, భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించిన విషయం తెలిసిందే. అయితే కావలి పట్టణంలో శుక్రవారం కలుగోళమ్మ గుడిలో పెద్ద ఎత్తున వైసిపి నాయకులు హాజరయ్యారు. అక్కడ ఒక పండుగ వాతావరణం నెలకొంది. వైసిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆరోగ్యంతో క్షేమంగా తిరిగి ప్రజల మధ్యకు రావాలని భక్తి శ్రద్ధలతో ఆ అమ్మవారిని వేడుకోవడం జరిగింది. అనంతరం తీర్థప్రసాదాలు తీసుకొని అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గం పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాశీ క్షేత్ర పాలకుని కాళభైరవాష్టకం

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం మూలాపేటలో వెలసియున్న శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శుక్రవారం ఉదయం కాళభైరవ అష్టకం నిర్వహించారు.ఈ రోజు శివుడు కాలభైరవుడి రూపంలో అవతరించిన రోజుగా భావిస్తారు. ఈ రోజున కాలభైరవుడిని పూజించడం వలన అకాల మరణ భయాలు, శత్రు భయాలు, దుష్ట శక్తుల ప్రభావం, గ్రహ దోషాలు తొలగిపోతాయని పండితులు తెలుపుతారు. బ్రహ్మదేవుడి అహం కారపూరిత మాటలకు శివుడు తీవ్రమైన కోపంతో హుంకరిస్తాడు. ఆ హుంకారం నుండి ఒక భయంకరమైన, దివ్య తేజస్సుతో కూడిన రూపం ఆవిర్భవిస్తుంది. ఆ రూపమే శ్రీ కాలభైరవుడు. కాలభైరవుడు మహోన్న తమైన కాయంతో, మూడు కన్నులతో, చేతుల లో త్రిశూలం, గద, ఢమరుకం వంటి ఆయు ధాలను ధరించి దర్శనమిస్తాడు. ఈ కాళభైరవా ష్టకం సందర్భంగా కాళభైరవ స్వామికి ఆలయం లో ఉదయం 7 నుండి 9 గంటల వరకు విశేష అభిషేకాలు జరిగాయి. కాలభైరవుడు శివుని ఉగ్ర రూపాలలో ఒకటి, ఈ స్తోత్రాన్ని ఆది శంకరాచార్యులు రచించారు. రాత్రి కాళభైరవ స్వామి ప్రాకారోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులకు విశేషంగా పాల్గొన్నారని సహాయ కమిషనర్, ఆలయ కార్యనిర్వహణాధికారి అర్వ భూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.



# పొదలకూరులో అట్టహాసంగా రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలు

పొదలకూరు, మేజర్‌న్యూస్ : పట్టణంలోని డీఎన్ఆర్ జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో శుక్రవారం 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను నెల్లూరు డీఈవో బాలాజీ రావు, పీఏసీఎస్ ఛైర్మన్ తలచీరు మస్తాన్ బాబు ప్రారంభించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి 13 జిల్లాల నుంచి బాలుర, బాలికల విభాగాలకు సంబంధించి 26 జట్లు పాల్గొన్నారు. అండర్ 17 విభాగంలో జరిగే ఈ పోటీలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు.




### చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి : డీఈఓ

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని డీఈఓ ఆర్. బాలాజీరావు పేర్కొన్నారు. అనంతరం క్రీడాకారులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ తిలకించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమి తర్వాత గెలుపు సాధ్యమేనన్నారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. టోర్నమెంట్ ప్రభుత్వ పరిశీలకులు కే నాగలింగేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పోతురాజు రమేష్, ఎంఈఓ రేణుక, శోభనాద్రి మాట్లాడుతూ.. క్రీడల్లో ప్రతిభ చాటేవారికి స్పోర్ట్స్ కోటా లో ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సురేష్, బాలికల పాఠశాల హెచ్ఎం శైలజ, పీడీలు బీవీ రమణయ్య, దేవిక టీడీపీ నాయకులు గంటా మల్లికార్జున్, అలుపూరు శ్రీనివాసులు, బోగోలు భాస్కర్ రెడ్డి, జనసేన నాయకులు అనిల్, జిల్లా పిటి అసోసియేషన్ సభ్యులు జి శ్రీనివాసులు థామస్ పీటర్ పాల్గొన్నారు.

### క్వార్టర్ ఫైనల్‌కి ఎంపికైన జట్లు ఇవే

69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీల్లో శుక్రవారం ఆడిన జట్లలో క్వార్టర్ ఫైనల్స్‌కు బాలుర విభాగంలో నెల్లూరు, వెస్ట్ గోదావరి, ఈస్ట్ గోదావరి, కర్నూలు, ప్రకాశం, గుంటూరు, చిత్తూరు, శ్రీకాకుళం జట్లు ఎంపికయ్యారు. బాలికల విభాగంలో ఈస్ట్ గోదావరి, కృష్ణ, గుంటూరు, కర్నూలు, వైజాగ్, అనంతపురం నెల్లూరు, చిత్తూరు జట్లు శనివారం జరగనున్న క్వార్టర్ ఫైనల్‌లో తలపడనున్నాయి.

# తుఫాన్‌పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి : ఆర్డీఓ పావని




ఆత్మకూరు, మేజర్‌న్యూస్ : భారీ తుఫాన్ హెచ్చరికల కారణంగా అధికారులు, ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని, తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు అందరం సిద్ధంగా ఉండాలని ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని పేర్కొన్నారు. భారీ తుఫాన్ హెచ్చరికల కారణంగా సోమశిల జలాశయం నుండి 3నుండి4లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తామని ప్రాజెక్టు అధికారులు హెచ్చరికలు జారీ చేశారని ఆమె తెలిపారు. సోమశిల జలాశయం నుండి విడుదలయ్యే అధికనీటిప్రవాహం వలన వాగులు, వంకలు, చెరువులు, నీటి కుంటలు పొంగిపొర్లి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే అవకాశం ఉందని ఆమె పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని మత్స్యకారులు ఈనెల 28వ తేదీ నుండి డిసెంబర్1వతేదీ వరకు చేపలవేటకు వెళ్లవద్దని, పిల్లలు,పెద్దలు ఎలాంటి ఈతకు వెళ్లరాదని, పశువుల మేతకు వాగులకు దగ్గరగా వెళ్లరాదని ఆమె సూచించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు , వృద్దులు తగు జాగ్రత్తలు పాటించాలని, రైతులు తమ దగ్గర ఉన్న మోటర్లను భద్రపరుచుకోవాలని పావని సూచించారు. ఆత్మకూరు డివిజన్‌లో ఉన్న తహశిల్దార్లు తమ తమ మండలాల్లో అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని ఎలాంటి ఆస్తినష్టం, ప్రాణ నష్టం జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్డీవో పావని కోరారు.

# 18వ డివిజన్ నందు రచ్చబండ కార్యక్రమం

నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్‌రెడ్డి పిలుపు మేరకు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం, 18వ డివిజన్ నాగ సాయి మందిరము నందు రచ్చబండ కార్యక్రమం నిర్వహించి ప్రజా ఉద్యమం సంతకాల సేకరణ కార్యక్రమం 18వ డివిజన్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, నెల్లూరు నగర అధ్యక్షుడు బొబ్బల శ్రీనివాస్ యాదవ్, నెల్లూరు రూరల్ మండల అధ్యక్షులు పుచ్చలపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ నెల్లూరు మదన్ మోహన్ రెడ్డి, 18వ డివిజన్ ఇంచార్జ్ భాను ప్రకాష్ రెడ్డి, 18వ డివిజన్ నాయకులు రామకృష్ణారెడ్డి, షబ్బీర్ భాష, రియాజ్ బాషా, నారాయణరెడ్డి, వెంకట్ రెడ్డి, మధు, దిలీప్ కుమార్, ప్రతాప్‌రెడ్డి, దార్ల శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# సీజనల్ వ్యాధులకు హెూమియోలో చక్కటి పరిష్కారం

## ప్రముఖ హెూమియో డా కరుణాకర్



నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ : అన్ని రకాల అనారోగ్య సమస్యలకు హెూమియోపతి వైద్యం చక్కటి డాక్టర్ కరుణాకర్ పేర్కొన్నారు. అన్నీ కాలాలలో హెూమియో పతి వైద్యం తోనే సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. వేసవి, చలి కాలాల్లో వాతావరణంకు అనుగుణంగా వాతావరణంలోనే కాదు శరీరంలో కూడా అనేక మార్పులు చోటుచేసుకుంటాయని పేర్కొన్నారు. ముఖ్యంగా చలికాలంలో చర్మం పొడిబారి, పగలడమేకాదు అనేక చర్మవ్యాధులు సోరియాసిస్, ఎగ్జిమా, దురదలు, అర్టికేరియా అలానే శ్వాసకోసవ్యాధులు అలర్జీ, ఆస్మా, బ్రాంకైటిస్ వంటివ్యాధులు, కీళ్లనొప్పులు, కొన్నిరకాల హార్మోను సమస్యలు, మానసిక సమస్యలు గ్యాస్, జీర్ణం సమస్యలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని ఈ జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వ్యాయామాలు చేయకపోవడం వలన బీపీ, షుగర్ వ్యాధులు పెరిగె అవకాశం ఉందని ప్రతి ఒక్కరు శారీరకంగ దృఢంగా ఉండాలంటే వ్యాయామం చాలా ముఖ్యమన్నారు. చిన్నపిల్లల్లోకూడా దగ్గు, జలుబు, ఆయాసం, అటోపిక్ ఎగ్జిమా వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి. కాబట్టి అందరు చిన్నపాటి జాగ్రత్తలు పాటిస్తె సరిపోతుందని తెలిపారు. అలాగే తాజా కూరగాయలు, పండ్లు సీజనల్‌గా దొరికేవి తీసుకొంటూ వ్యాయామాలు క్రమం తప్పకుండా చేయాలని కోరారు. హెూమియో మందును నిత్యం వాడాలని సూచించారు. హెూమియోపతిలో సీజనల్ వ్యాధులకు మంచి మందులు ఉన్నాయని వైద్యులు సలహాతో వాడితే వ్యాధులు బారిన పడకుండా ఆరోగ్యాన్ని రక్షించు కోవచ్చునని తెలిపారు.

# విశేషంగా రాహుకాల ఉద్యాపన పూజ





నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ : నెల్లూరు దుర్గామిట్ట లోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం విశేషంగా రాహుకాల ఉద్యాపన పూజలో 25 మంది పాల్గొని శ్రీ అమ్మవారికి చీర జాకెట్టు, 108 నిమ్మకాయల మాలలు సమర్పించినారు. రాహుకాల దీపాలు చేసిన శ్రీ అమ్మవారిని దర్శించుకొని ఉచిత ప్రసాద వినియోగ బెల్లంపొంగలి స్వీకరించుట జరిగింది. ప్రతి శుక్రవారం భక్తుల విరాళముల ద్వారా దేవస్థానం తరపున అన్నదాన కార్యక్రమం జరుగుతుంది. అన్నదాన కార్యక్రమాన్ని బయోమెట్రిక్ విధానం ద్వారా నిర్వహించారు. ఈ శుక్రవారం రెండు వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం చేయుట జరిగింది. అన్నదాన కార్యక్రమంను భక్తులు ఇచ్చిన విరాళాలు ద్వారా నిర్వహించుట జరుగుతుంది. ఇదేవిధంగా ప్రతి శుక్రవారం జరుగు అన్నదాన కార్యక్రమంకు భక్తులు విరాళాలు ఇవ్వవలసినదిగా ఆలయ కార్యనిర్వహణాధికారి కోరారు. సాయంత్రం గంటలకు వేదపారాయణం, సంధ్యామేళం, రాత్రి కుంభ హారతులు అనంతరం పల్లకీ సేవ కార్యక్రమాలు జరిగాయని సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి తెలిపారు.

# వేడుకగా అయ్యప్ప స్వామి శ్రీవేలి ఉత్సవం



నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ : వేదాయపాలెంలో వేంచేసి ఉన్న వేద శాస్త్ర శ్రీ స్వామి అయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్పకు కేరళ సాంప్రదాయ మండల పూజలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. తొలుత అయ్యప్ప స్వామి నిర్మాల్య దర్శనం, పాలాభిషేకం, మహాగణపతి హెూమం, స్వామి వారికి ఉషః పూజ, శ్రీ వేలి ఉత్సవం, కలశపూజ, నవకాభిషేకం, ఉచ్చ పూజ, శ్రీ వేలి ఉత్సవం,సాయంత్రం పూలంగి సేవ దర్శనం, మహాదీపారాధన, భగవతి సేవ, అత్తలపూజ, శ్రీవేలి ఉత్సవం, పడి కర్పూర దీపం, హరిహరాసనం అయ్యప్ప స్వామికి సేవలు కేరళ సాంప్రదాయంలో జరిగాయి. శుక్రవారం మండల పూజకు బట్టేపాటి విజయమ్మ, బట్టేపాటి నరేంద్రరెడ్డి స్వాతి దంపతులు, బట్టేపాటి గిరిజమ్మ, బట్టేపాటి నరేందర్‌రెడ్డి, మధ్యాహ్నం అయ్యప్ప స్వాములకు భక్తులకు అన్నదానం చెన్నారెడ్డి రమేష్ రెడ్డి జ్యోతిర్మయి, కలికి భక్తవత్సలరెడ్డి లతమ్మ, కలికి శైలేష్ రెడ్డి పూజా దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. అధ్యక్షులు గూడల శేషగిరిరావు, కార్యదర్శి కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గద్దం రత్నయ్య పర్యవేక్షణలో జరిగాయి. కమిటీ సభ్యులు కత్తి మోహన్‌రావు కేజీ శంకరన్, బొగ్గల మురళీ మోహన్‌రెడ్డి, పావలా ప్రసాద్, పలువురు అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలేకు బిజేపీ నివాళి



నెల్లూరు సిటీ, మేజర్ న్యూస్ : భారతరత్న జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సంద ర్భంగా శుక్రవారం నగరంలోని పప్పుల వీధిలో ఉన్న సత్రం బడిలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకసిరి ఫణిరాజు ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే గారి విగ్రహానికి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు (మాజీ బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి) సమాధి శ్రీనివాసులు బీజేపీ సోషల్ మీడియా కో కన్వీనర్ పొట్టి శివ బిజెపి నాయకులు రావూరు అశోక్ బీజేపీ నాయకులు వజ్జ అజయ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.